నుండి
శ్రీ జె.ఎలిషా. బి.టెక్.,
ప్రాజెక్ట్ డైరెక్టర్,
డి.ఆర్.డి.ఏ.-వెలుగు, ప్రకాశం జిల్లా, ఒంగోలు

వరకు
జిల్లాలోని అందరు MPDO లకు,
మున్సిపల్ కమీషనర్ల కు, మరియు
అందరు వెలుగు సిబ్బందికి

**ఆర్.సి.నెం.డి1/52/Pensions/2019, తేది: 15-03-2020**

ఆర్యా!

విషయము: డి.ఆర్.డి.ఏ-వెలుగు, ఒంగోలు - వై.యస్.ఆర్.పెన్షన్ కానుక – గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు శ్రీయుత కమీషనర్ పంచాయతీ రాజ్ & గ్రామీణాభి వృధి శాఖ, మరియు శ్రీయుత ముఖ్య కార్య నిర్వాహణ అధికారి, SERP ఏ.పి., విజయవాడ వారి ద్వారా జారీ చేసిన ఆదేశాల ప్రకారము YSR పెన్షన్ కానుక, పెన్షన్ పంపిణీ కార్యక్రమము 1st ఏప్రిల్, 2020న పెన్షన్ పంపిణీ మొదలు పెట్టిన 2 గంటలలోపే వాలెంటీర్ల ద్వారా 100% పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకొనుట గురించి.

సూచిక: 1. శ్రీయుత ముఖ్య కార్య నిర్వాహణ అధికారి, SERP ఏ.పి., విజయవాడ వారి లేఖ నెం.1303/SERP/YSRPK/2019, తేదీ: 13.03.2020.
2. Minutes of Review meeting conducted by Commissioner, PR&RD, Govt. of A.P., Vijayawada Dt: 13.03.2020

=oOo=

పై సూచిక ల ప్రకారము గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు శ్రీయుత కమీషనర్ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభి వృధి శాఖ, మరియు శ్రీయుత ముఖ్య కార్య నిర్వాహణ అధికారి, SERP ఏ.పి., విజయవాడ వారి ద్వారా జారీ చేసిన ఆదేశాల ప్రకారము YSR పెన్షన్ కానుక, పెన్షన్ పంపిణీ కార్యక్రమము 1st ఏప్రిల్, 2020న పెన్షన్ పంపిణీ మొదలు పెట్టిన 2 గంటలలోపే పెన్షన్ పంపిణీ వాలెంటీర్ల ద్వారా 100% పూర్తి చేయాలని తేదీ 13.03.2020న జరిగిన సమీక్షా సమావేశములో ఈ క్రింది అంశములను అమలు చేయవలసినదిగా ఆదేశించి యున్నారు.

1. SERP వారి నుండి వచ్చిన unmapped పెన్షన్ లబ్ధిదారుల వివరములను సంబంధిత మండలాలు మునిసిపాలిటీ మరియు జిల్లాలోని వెలుగు సిబ్బందికి అందరికి మైల్ ద్వారా 14.03.2020 రాత్రి పంపించటం జరిగినది. మీకు పంపించిన unmapped పెన్షన్ లబ్ధిదారుల వివరములను ప్రింట్ తీసుకొని సచివాలయ సిబ్బంది ద్వారా సంబంధిత వాలెంటీర్లకు అందజేసి వారి mobile app ద్వారా అందరి పెన్షన్ లబ్ధిదారుల వివరములను map చేయవలసినది గా కోరటమైనది.
2. Of-line గ్రామ సచివాలయము ల పరిధిలో ఉన్న పెన్షన్ లబ్ధిదారుల వివరముల MPDO వారి లాగిన్ లో నమోదు చేయు అవకాశము కలదు. ఈ ప్రక్రియను 17.03.2020 లోపల పూర్తి చేయవలెను.
3. జిల్లాలోని వాలెంటీర్ల అందరు పెన్షన్ పంపిణీ కార్యక్రమము ను పంపిణీ మొదలైన 2 గంటల లోపు పూర్తి చేయవలెను. ఏవ్వైరితే పెన్షన్ పంపిణీ 2 గంటల లోపు 100% పూర్తి చేస్తారో అట్టి వాలెంటీర్లకు Excellency Award కొరకు ప్రతిపాధనలు పంపించటం జరుగుతుంది.
4. SERP వారి నుండి ప్రతి జిల్లాకు ఒక సీనియర్ స్థాయి అధికారిని పెన్షన్ పంపిణీ కార్యక్రమము ను పర్యవేక్షించుటకు నియమించడమైనది.
5. మీ మీ మండలాలు మరియు మునిసిపాలిటీ లలో ఆలశ్యముగా పెన్షన్ పంపిణీ మొదలు పెట్టిన సిబ్బంది / వాలెంటీర్లు మరియు తక్కువ పెన్షన్ పంపిణీ చేసిన సచివాలయ సిబ్బంది / వాలెంటీర్ల యొక్క పేర్లను శ్రీయుత జిల్లా కలెక్టర్ ప్రకాశం జిల్లా వారికి తగు చర్య నిమిత్తము పంపించటం జరుగుతుంది.

6. హెల్త్ పెన్షన్ (3050 మంది)లబ్ధిదారుల వివరములు మీకు ఈ మైల్ ద్వారా 13.03.2020 సాయంత్రం 5 గంటలకు పంపించి యున్నాము. గ్రామీణ ప్రాంతములో వెలుగు సిబ్బంది అనగా APMలు, CCలు క్షేత్ర స్థాయి సిబ్బంది (VOA) సహకారముతో వారి వివరములు సేకరించి 100% unmapped పెన్షన్ల ను mapping చేయుటకు మరియు పెన్షన్ పంపిణీ చేయుటకు వారి సహాయము తీసుకోవలెను. అలాగే పట్టణ ప్రాంతములో MEPMA వారి సహకారముతో unmapped పెన్షన్ల ను mapping చేయుటకు మరియు పెన్షన్ పంపిణీ చేయుటకు 100% పెన్షన్ పంపిణీ చేయుటకు మున్సిపల్ కమీషనర్లు తగు చర్యలు తీసుకోవలేను.

7. పెన్షన్ నగదు సంబంధించి MPDOలు మరియు మునిసిపల్ కమీషనర్లు మీ మీ బాంక్ మేనేజర్ల ను సంప్రదించి నెలాకారులోగా పెన్షన్ నగదు 100% డ్రా చేసుకొనుటకు తగు చర్యలు తీసుకోవలేను.

8. పెన్షన్ లబ్ధిదారులకు ఇవ్వవలసిన నగదును మరియు పెన్షన్ ఎక్విటెన్సె ను సంబంధిత గ్రామ సచివాలయము సిబ్బంది ద్వారా సకాలములో అందించి 1st April, 2020న పెన్షన్ మొదలు పెట్టిన 2 గంటలలోపు పెన్షన్ పంపిణీ పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకోవలెను.

కావున జిల్లాలోని అందరు MPDOలు మరియు మున్సిపల్ కమీషనర్లకు తెలియజేయునది ఏమనగా పై తెలిపిన అన్నీ అంశములను తప్పని సరిగా అమలు చేసి 100% పెన్షన్ పంపిణీ చేయుటకు తగు చర్యలు తీసుకోవలసినది గా కోరటమైనది. ఈ విషయము పై జిల్లాలోని మీ మండలాలోని వెలుగు సిబ్బంది మరియు మునిసిపాలిటీ లలో MEPMA సిబ్బంది సహకారము తీసుకోవలసినది గా కోరటమైనది.

జిల్లాలోని అందరు వెలుగు సిబ్బంది కి తెలియజేయునది ఏమనగా శ్రీయుత కమీషనర్ పంచాయతీ రాజ్ & గ్రామీణాభి వృధి శాఖ, మరియు శ్రీయుత ముఖ్య కార్య నిర్వాహణ అధికారి, SERP ఏ.పి., విజయవాడ వారి ద్వారా జారీ చేసిన ఆదేశాల ప్రకారము మీరు మీ క్లస్టర్లు మరియు మండలాలకు సంబంధించిన **unmaped పెన్షన్ లబ్ధిదారుల వివరములను** మీ మైల్ నుండి డౌన్లోడ్ చేసుకోని, ప్రింట్ తీసుకొని మీ క్షేత్ర స్థాయి సిబ్బంది CCలు, మరియు VOAల సహకారముతో 17వ తారీకు లోపల unmapped పెన్షన్ లబ్ధిదారులు వాలెంటీర్ల ద్వారా మాప్ అయ్యేవిధముగా తగు చర్యలు తీసుకోనవలసినదిగానూ, మరియు పెన్షన్ పంపిణీ APRIL, 2020 1వ తేదీన పెన్షన్ పంపిణీ మొదలైన 2 గంటలోపు పెన్షన్ పంపిణీ పూర్తి ఆగుటకు మీ మీ MPDOలు, మున్సిపల్ కమీషనర్లు మరియు సచివాలయ సిబ్బంది తో సమన్వయము చేసుకోని 100% పెన్షన్ పంపిణీ పూర్తి చేయుటకు సహకరించవలసినది గా ఆదేశించడమైనది.

ఇందువెంట శ్రీయుత ముఖ్య కార్య నిర్వాహణ అధికారి, SERP ఏ.పి., విజయవాడ వారి లేఖ మరియు శ్రీయుత కమీషనర్ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభి వృధి శాఖ వారితో జరిగిన మీటింగ్ మినిట్స్ జతపరచడమైనది.

భవదీయ

ప్రాజెక్ట్ డైరెక్టర్,

15/3/2020 డి.ఆర్.డి.ఏ-వెలుగు,ప్రకాశం జిల్లా

నకలు:

శ్రీయుత జిల్లా కలెక్టర్ గారికి తగు సమాచార నిమిత్తము సమర్పితము.

శ్రీయుత ముఖ్య కార్య నిర్వాహణ అధికారి SERP, ఏ.పి. విజయవాడ వారికి తగు సమాచార నిమిత్తం సమర్పితము.